649) దేసాళం / సావేరి

ప|| వానివానిసహజము వద్దనవేల | యీనేటిప్రపంచ మది యేమిసేయగలదు ||

చ|| హరి పుట్టించినయట్టిఆయాప్రకృతులను | విరసాల చెప్పేమంటే వేరొకటౌనా |

*****************************************************************************************

---



*****************************************************************************************

పరమజ్ఞాన మొక్కటే పాటించితే జాలు | యెరవుల పుణ్యపాపా లేమిసేయగలవు ||

చ|| బలుపుగ విష్ణుమాయ బ్రబలేసంసారమును | చలమున దిద్దబోతే జక్కనౌనా |

తెలివితో హరిభక్తితెగక వుండితేజాలు | యిలపై బంచేంద్రియము లేమిసేయగలవు ||

చ|| శ్రీవేంకటేశు డాత్మ జేకొని వుండినది | భావించకున్న నాతడు బడివాసీనా |

సావధానాన నితని శరణనుకొంటేజాలు | యేవిధులు భవములు నేమిసేయగలవు ||